# కాలువకు మోక్షం

## 'ఈనాడు' కథనాలకు స్పందన

**రాజాం, న్యూస్‌టుడే:** రాజాం నగరపంచాయతీ పరిధిలోని కొండంపేటలో కాలువ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ప్రధాన మురుగు కాలువ దుర్గతిపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. రూ.3 లక్షల మేర నిధులు కేటాయించడంతో ప్రస్తుతం పనులు ప్రారంభమయ్యాయి. కాలువ నిర్మాణ పనులు పూర్తయితే మురుగు సమస్య తీరుతుంది.



కొండంపేటలో నిర్మాణంలో ఉన్న కాలువ

# పలకలు వేశారు


రాజాం నగరపంచాయతీ పరిధిలోని డోలపేటలో రూ.10 లక్షలతో స్లూయిస్ కాలువ నిర్మాణం చేపట్టారు. ఒక వీధిలో కాలువపై పలకలు వేసి నిర్మాణం పనులు చేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. దీనిపై 'ఈనాడు'లో వార్త ప్రచురితం కావడంతో నగరపంచాయతీ అధికారులు రూ.15వేలు ఖర్చు చేసి పనులు పూర్తి చేశారు.




ముందు ఇలా




కాలువగట్టుపై శ్లాబు వేసిన దృశ్యం




# మురుగు తీశారు

**సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే:** సంతకవిటి మండల పరిధి సిరిపురం గ్రామంలో అపారిశుద్ధ్య పరిస్థితులను గత నెల 10, 17, 22 వ తేదీల్లో కథనాలు ప్రచురించడంతో అధికారులు స్పందించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సర్పంచి మొయ్యి అరుణకుమారి ఆధ్వర్యంలో రూ.15వేలు ఖర్చు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.

సిరిపురంలో మురుగు తీస్తున్న దృశ్యం



● మండల పరిధి చిన్నయ్యపేట గ్రామంలో అపారిశుద్ధ్యం సమస్యపై కథనం ప్రచురించడంతో ఉప సర్పంచి గొర్లె రామకామేశ్వరరావు స్పందించి రూ.10 వేలు ఖర్చు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.



చిన్నయ్యపేటలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న దృశ్యం

# కల్వర్టు బాగు

**రాజులగుమడ (వంగర), న్యూస్‌టుడే:** మండల పరిధిలోని వంగర నుంచి వీవీఆర్ పేటకు వెళ్లే రహదారిలో రాజులగుమడ వద్ద ఇటీవల నిర్మించిన కల్వర్టు మరమ్మతుకు చేరింది. దీనిపై ఈ నెల 1న 'ఈనాడు'లో 'ఆ దారుల్లో.. మాయ దారులెన్నో' అనే కథనం రావడంతో పంచాయతీరాజ్ జేఈ ప్రభు స్పందించారు. శిథిలమైన కల్వర్టుకు మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తీసుకువచ్చారు.

